ఈ-పేపర్ తెలుగు డైలీ | 8PM

# ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

శుక్రవారం 28 ఆగస్టు 2026

## రాఖీ కట్టిన ఉషశ్రీ.. ఫిదా అయిన రేవంత్!




**మహిళా కాంగ్రెస్ జోష్‌కి సీఎం ఫుల్ మార్కులు..రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాలంటూ పిలుపు!**

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 28:**

రాఖీ పండుగ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో ఆత్మీయ వాతావరణం నెలకొంది. ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాఖీ కట్టి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉషశ్రీని సీఎం అభినందించారు. మహిళా కాంగ్రెస్ నేతలు పార్టీ కార్యక్రమాల్లో డబుల్ జోష్‌తో, రెట్టింపు ఉత్సాహంతో పనిచేయడం అభినందనీయమని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. పార్టీని జనాల్లోకి మరింత బలంగా తీసుకెళ్లడంలో మహిళా కార్యకర్తల పాత్ర కీలకమని అన్నారు. రాఖీ సందర్భంగా సీఎం నివాసంలో జరిగిన ఈ కలయిక ఆప్యాయతను పంచింది. రాఖీ కట్టిన ఉషశ్రీకి సీఎం శుభాకాంక్షలు తెలిపారు. మహిళా కాంగ్రెస్ నేతలు ప్రజా సమస్యలపై మరింత ఫోకస్ పెట్టి, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉషశ్రీ మాట్లాడుతూ.. మహిళా కాంగ్రెస్ తరఫున పార్టీ బలోపేతానికి మరింత ఉత్సాహంతో పనిచేస్తామని చెప్పారు. రాఖీ పండుగ నాడు సీఎం రేవంత్‌కు రాఖీ కట్టడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. మొత్తానికి.. రాఖీ పండుగ వేళ సీఎం నివాసంలో అన్నాచెల్లెళ్ల ఆప్యాయత.. రాజకీయాల్లో మహిళా కాంగ్రెస్ జోష్ రెండూ కలిసినట్టయింది.

*"అన్నాచెల్లెళ్ల అనురాగం.. అక్కాతమ్ముళ్ల ఆప్యాయతకు ప్రతీకగా నిలిచే రాఖీ పండుగ అంబర్‌పేట నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా జరిగింది. శ్రావణ పౌర్ణమి సందర్భంగా ఉదయం నుంచే ఇళ్లలో, కాలనీల్లో, వివిధ ప్రాంతాల్లో రాఖీ వేడుకలు జోరుగా సాగాయి. అక్కాచెల్లెళ్లు తమ అన్నదమ్ములకు రాఖీలు కట్టి, నుదుటన తిలకం దిద్ది, స్వీట్లు తినిపించి పండుగను ఘనంగా జరుపుకున్నారు.*



అంబర్ పేట బాపునగర్లో రాఖీ పండుగ వేడుకల్లో ఓ ఫ్యామిలీ సందడి

# రాఖీ కట్టిన చేతులు..

# అన్నకు రక్షణ మాటలు!

☞ అంబర్‌పేట అంతా అన్నాచెల్లెళ్ల ఆత్మీయత..

☞ రాఖీల పండుగలో సందడే సందడి..!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 28:**



ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ఇంట్లో రాఖీ పండుగ వేడుకలు



సీఎం రేవంత్ రెడ్డికి రాఖీ కడుతున్న ఖైరతాబాద్ జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్.

**రాఖీ కట్టింది.. రక్షణ కోరింది!**

రాఖీ అంటేనే రక్షణ బంధం. తమ అన్నదమ్ములు ఎల్లప్పుడూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని సోదరీమణులు మనస్ఫూర్తిగా కోరుకున్నారు. అన్నదమ్ములు సైతం తమ అక్కాచెల్లెళ్లకు అండగా ఉంటామని, జీవితంలో ఎలాంటి పరిస్థితి వచ్చినా తోడుగా నిలుస్తామని హామీ ఇచ్చారు.

**గిఫ్టులు.. స్వీట్లు.. ఫుల్ సందడి!**

రాఖీ కట్టిన తర్వాత అన్నదమ్ములు తమ సోదరీమణులకు కానుకలు అందించి ఆనందపరిచారు. దీంతో పండుగ వాతావరణం మరింత సందడిగా మారింది. చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరూ రాఖీ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. రాఖీ పండుగ కేవలం రక్తసంబంధానికే పరిమితం కాకుండా.. ప్రేమ, ఆప్యాయత, సోదరభావం, పరస్పర రక్షణకు ప్రతీకగా నిలుస్తోంది. అంబర్‌పేటలోనూ ఇదే ఆత్మీయత కనిపించింది. రాఖీ కట్టిన అక్కా.. అన్నకు దీవెనలిచ్చిన చెల్లి.. అన్నదమ్ముల ప్రేమతో అంబర్‌పేట అంతా పండుగ కళ సంతరించుకుంది!



మాజీ కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్ గౌడ్ ఇంట్లో రాఖీ సందడి



## అంబర్‌పేట పేదోళ్లకు డబుల్ ధమాకా..

## రేపే 480 ఇందిరమ్మ ఇళ్ల లక్కీ డ్రా!

**మహారాణా ఫంక్షన్ హాల్‌లో ఉదయం 10 గంటల నుంచి.. లక్కీ ఎవరో తేలిపోద్ది!**

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 28:**

అంబర్‌పేట నియోజకవర్గంలోని పేదోళ్లకు గుడ్‌న్యూస్.. రేపు శనివారం ఉదయం 10 గంటల నుంచి అంబర్‌పేట మహారాణా ఫంక్షన్ హాల్‌లో 480 ఇందిరమ్మ ఇళ్లకు లక్కీ డ్రా నిర్వహించనున్నారు. అర్హులైన లబ్ధిదారుల్లో తమ పేరు లాటరీలో పడుతుందా? అంటూ చాలామంది ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల ఫ్లాట్లను లాటరీ పద్ధతిలో లబ్ధిదారులకు కేటాయిస్తున్నారు. మొదటి విడతలో మొత్తం 7,350 ఇళ్లను అర్హులకు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇప్పటికే పలు నియోజకవర్గాల్లో లక్కీ డ్రాలు నిర్వహించారు. అర్హులైన పేదలందరికీ కులం, మతం, పార్టీ తేడా లేకుండా నిష్పక్షపాతంగా ఇళ్లు కేటాయిస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మరో 10 రోజుల్లో రెండో విడత అర్హుల జాబితా విడుదల చేస్తామని చెప్పారు. అంబర్‌పేటలో రేపటి 480 ఇళ్ల లక్కీ డ్రాపై లబ్ధిదారుల్లో ఫుల్ క్యూరియాసిటీ నెలకొంది.

## మంత్రి ఓటర్ కార్డుకే నోటీసులు.. అందరికీ రూల్స్ ఒకటే!

**తండ్రి పేరులో తప్పు.. వెంటనే ప్రూఫ్స్ ఇచ్చిన పొన్నం ప్రభాకర్**

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 28:**



ఎన్నికల కమిషన్ సర్ ప్రక్రియలో భాగంగా తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు బీఎల్వో నోటీసులు జారీ చేశారు. మంత్రి ఓటర్ ఐడీ కార్డులో తండ్రి పేరు తప్పుగా నమోదు కావడమే ఇందుకు కారణం. ఓటర్ల వివరాల వెరిఫికేషన్‌లో భాగంగా పొరపాటును గుర్తించిన బూత్ స్థాయి అధికారి.. పేరు కరెక్షన్ కోసం మంత్రికి అధికారిక నోటీసు ఇచ్చారు. దీనిపై మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే స్పందించి, తన తండ్రి పేరును సరిచేసేందుకు అవసరమైన సరైన డాక్యుమెంట్స్‌ను అధికారులకు సమర్పించారు.

## నల్లకుంట మార్కెట్‌కు డ్రైనేజీ కష్టాలు కట్!

**సీవరేజ్ పైప్‌లైన్ షురూ.. వ్యాపారులు, జనం ఫుల్ ఖుషీ!**


**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 28**



: నల్లకుంట వెజిటబుల్ మార్కెట్‌లో డ్రైనేజీ సమస్యకు ఇక చెక్ పడనుంది. ఏళ్లుగా మార్కెట్‌లో పేరుకుపోతున్న మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ఏర్పాటు చేసిన సీవరేజ్ పైప్‌లైన్‌ను అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ప్రారంభించారు. ఈ పైప్‌లైన్ అందుబాటులోకి వస్తే మార్కెట్‌లో మురుగునీరు నిలిచిపోవడం, దుర్వాసన రావడం వంటి సమస్యలకు బ్రేక్ పడనుంది. దీంతో మార్కెట్ వ్యాపారులు, స్థానిక ప్రజలకు పెద్ద రిలీఫ్ దొరకనుంది. పైప్‌లైన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జీహెచ్ఎంసీ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, మార్కెట్ వ్యాపారులు, స్థానికులు హాజరయ్యారు. డ్రైనేజీ ప్రాబ్లమ్‌కు పక్కా సొల్యూషన్ దొరకడంతో మార్కెట్‌లో వ్యాపారులు, జనం హ్యాపీ అవుతున్నారు.

## విదేశాలకు ఎగరాలనుకునే బీసీ, ఈబీసీ స్టూడెంట్స్‌కు గవర్నమెంట్ గుడ్‌న్యూస్!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 28:**




ఫారిన్‌లో ఉన్నత చదువులు చదవాలనుకునే బీసీ, ఈబీసీ స్టూడెంట్స్‌కు తెలంగాణ సర్కార్ మస్త్ గుడ్‌న్యూస్ చెప్పింది. మహాత్మా జ్యోతిబా పూలే ఓవర్సీస్ విద్యానిధి కింద కొత్తగా అప్లికేషన్లు ఆహ్వానిస్తోంది. ఈ విడతలో మొత్తం 350 మంది స్టూడెంట్స్‌ను సెలెక్ట్ చేయనున్నారు. ఇందులో బీసీలకు 250, ఈబీసీలకు 100 సీట్లు కేటాయించారు. అర్హులైన అభ్యర్థులు సెప్టెంబర్ 1 నుంచి 30 వరకు ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోవాలి. గ్రాడ్యుయేషన్‌లో కనీసం 60 శాతం మార్కులు సాధించి ఉండటం తప్పనిసరి.

పేద, మధ్యతరగతి బీసీ, ఈబీసీ విద్యార్థులు విదేశాల్లో నాణ్యమైన ఉన్నత విద్యను అభ్యసించేందుకు ఈ పథకం కింద ప్రభుత్వం భారీగా ఆర్థిక సాయం అందించనుంది. అర్హత ఉన్న స్టూడెంట్స్ ఈ ఛాన్స్‌ను మిస్ కాకుండా గడువులోగా అప్లై చేసుకోవాలని అధికారులు సూచించారు.

## నీళ్ల విషయంలో నో కాంప్రమైజ్.. తెలంగాణ హక్కుల కోసం గట్టిగా కొట్లాడండి!

**తుమ్మిడిహట్టి నుంచి సుప్రీంకోర్టు దాకా.. అధికారులకు సీఎం రేవంత్ ఫుల్ క్లారిటీ!**

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 28**



:అంతర్రాష్ట్ర జల వివాదాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలపై కాంప్రమైజ్ కాకుండా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు దిశానిర్దేశం చేశారు. వివిధ వేదికలపై రాష్ట్ర హక్కులను గట్టిగా వినిపించాలని సూచించినట్లు సమాచారం. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో నీటిపారుదల శాఖపై సీఎం సమీక్ష నిర్వహించారు. సెప్టెంబర్ 1న ఢిల్లీలో తుమ్మిడిహట్టిపై జరగనున్న అధికారుల భేటీ, సెప్టెంబర్ 7న సీడబ్ల్యూసీ హైలెవెల్ కమిటీ సమావేశం ఎజెండాపై చర్చించినట్లు తెలుస్తోంది. మహారాష్ట్ర, ఏపీతో ఉన్న జల వివాదాల్లో తెలంగాణ వైఖరిని అధికారులు, న్యాయవాదులు పక్కాగా స్పష్టం చేయాలని సీఎం సూచించినట్లు సమాచారం. సుప్రీంకోర్టు, కేంద్ర జలవనరుల సంఘం, కృష్ణా, గోదావరి బోర్డుల్లో ఉన్న కేసులపై కూడా ఆరా తీశారు. కేసులు ఏ స్టేజ్‌లో ఉన్నాయి? ఇతర రాష్ట్రాల వాదన ఏంటి? తెలంగాణకు ప్రయోజనం ఎలా కాపాడాలి? అనే అంశాలపై సీఎం డీటెయిల్డ్‌గా రివ్యూ చేసినట్లు సమాచారం. సమావేశంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



**రాఖీ కట్టిందంటే.. మంత్రి పదవి సేఫేనా? ..కొండా సురేఖ స్కెచ్‌పై గల్లీ నుంచి గాంధీభవన్ దాకా చర్చ!**

2 లో



**నేపాల్‌ను ముంచేసిన వరద.. 543 మంది మృతి.. మరో 1500 మంది గల్లంతు!**

2 లో



**పిల్లలతో మోదీ ఖుషీ .. 'చిన్నప్పుడు ఏం కావాలనుకున్నారు?' అంటే ఇచ్చిన ఆన్సర్ అదిరింది!**

2 లో



**డ్యూటీలో ఉన్న తమ్ముడి కోసం బస్సే ఆపేసిన అక్క.. రాఖీ అంటే ఇదే భాయ్!**

3 లో



## రెండు రోజులకు నష్టాలకు బ్రేక్..
# మార్కెట్‌లో మళ్లీ జోష్!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 28:**

వరుసగా రెండు రోజులు డల్‌గా ఉన్న స్టాక్ మార్కెట్‌కు శుక్రవారం కాస్త జోష్ వచ్చింది. ఐటీ, ఫార్మా, మెటల్ షేర్లలో కొనుగోళ్లు జోరందుకోవడంతో మార్కెట్లు లాభాల్లో క్లోజ్ అయ్యాయి. సెన్సెక్స్ 330.92 పాయింట్లు పెరిగి 77,264.51 వద్ద సెటిల్ కాగా.. నిఫ్టీ 84.80 పాయింట్లు లాభపడి 24,175.65 వద్ద ముగిసింది. ముఖ్యంగా టీసీఎస్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్ షేర్లు దుమ్మురేపాయి. నిఫ్టీ ఐటీ ఇండెక్స్ టాప్ పెర్ఫార్మర్‌గా నిలిచింది. ఎన్విడియా బలమైన రిజల్ట్స్‌తో ఐటీ షేర్లకు మంచి బూస్ట్ వచ్చింది. ఏఐ ఇన్వెస్ట్‌మెంట్లు కొనసాగుతాయన్న అంచనాలు కూడా కలిసొచ్చాయి. అయితే పశ్చిమాసియా టెన్షన్స్, పెరుగుతున్న క్రూడాయిల్ ధరలు మార్కెట్‌కు టెన్షన్ పెడుతున్నాయి. ఈ రికవరీ పక్కా ట్రెండ్‌నా.. లేక ఐటీ జోష్‌తో వచ్చిన తాత్కాలిక బౌన్స్‌నా అనేది రాబోయే సెషన్లలో తేలనుంది.



## రాఖీ కట్టిందంటే.. మంత్రి పదవి సేఫేనా? ..
### కొండా సురేఖ స్కెచ్‌పై గల్లీ నుంచి గాంధీభవన్ దాకా చర్చ!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్ , ఆగస్టు 28**

: తెలంగాణ పాలిటిక్స్‌లో ఇప్పుడు కొండా సురేఖ--సీఎం రేవంత్ రెడ్డి రాఖీ ఎపిసోడ్ హాట్‌టాపిక్‌గా మారింది. మంత్రి పదవి ఊడుతుందంటూ ప్రచారం నడుస్తున్న వేళ.. సురేఖ స్వయంగా సీఎం ఇంటికి వెళ్లి రాఖీ కట్టడంతో పొలిటికల్ సర్కిల్‌లో గుసగుసలు షురూ అయ్యాయి. సుస్మిత కామెంట్స్ వివాదంపై క్రమశిక్షణా కమిటీ రిపోర్ట్ ఏఐసీసీ దగ్గర ఉండటంతో.. వేటు తప్పదన్న టాక్ నడిచింది. ఈ టైమ్‌లో సీఎం రేవంత్‌కు రాఖీ కట్టడం వెనుక 'అన్నా--చెల్లెళ్ల సెంటిమెంట్‌తో డ్యామేజ్ కంట్రోల్' స్కెచ్ ఉందని చర్చ జరుగుతోంది. ఇక రాఖీ బంధంతో విభేదాలకు ఫుల్‌స్టాప్ పడుతుందా? అధిష్టానం కోపం చల్లారుతుందా? మంత్రి పదవి సేఫ్ అవుతుందా? అన్నదే ఇప్పుడు అసలు సస్పెన్స్!

## రాఖీ పండగ రోజు బంగారం గనిలో భట్టి..
# రోజుకు 4 కిలోల గోల్డ్!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్ , ఆగస్టు 28**




:రక్షాబంధన్ రోజున తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బంగారం గనిలో సందడి చేశారు. కర్ణాటకలోని రాయచూర్ జిల్లా హట్టి గోల్డ్ మైన్స్‌ను విజిట్ చేసిన ఆయన.. ప్రొడక్షన్ యూనిట్, గోల్డ్ రిఫైనరీ, ఎలక్ట్రో విన్నింగ్ సెంటర్లను ఫుల్‌గా పరిశీలించారు. బంగారం తయారీ ప్రాసెస్ ఎట్లా ఉంటుందో మైన్స్ అధికారులు భట్టికి వివరించారు. ఈ గనిలో రోజుకు సగటున 2 నుంచి 4 కిలోల బంగారం ఉత్పత్తి అవుతుందని తెలిపారు. ఇక సింగరేణి దక్కించుకున్న దేవదుర్గ గోల్డ్-కాపర్ ఎక్స్‌ప్లోరేషన్ బ్లాక్ కూడా హట్టి మైన్స్ దగ్గర్లోనే ఉండటంతో భట్టి పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడింది. భూగర్భ గనితో పాటు ఓపెన్‌కాస్ట్ మైన్‌ను కూడా ఆయన పరిశీలించారు. సింగరేణి సీఎండీ బుద్ధ ప్రకాష్ జ్యోతి సహా పలువురు అధికారులు వెంట ఉన్నారు.

## అక్రమాస్తులపై ఏసీబీ దండయాత్ర.. అధికారి ఇంట్లో రూ.3 కోట్లకు పైగా దొరికిన దందా!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్ , ఆగస్టు 28:**



ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారన్న ఆరోపణలతో గనుల శాఖ అధికారి బి.జయరాజుపై ఏసీబీ ఫోకస్ పెట్టింది. గురువారం ఆయన బంధువులు, సన్నిహితులకు చెందిన 8 ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించింది. సోదాల్లో ఇప్పటివరకు సుమారు రూ.3.06 కోట్ల ఆస్తులు గుర్తించినట్లు ఏసీబీ తెలిపింది. ఇందులో జీం2 భవనం, ఫ్లాట్, ఐదు ప్లాట్లు, 3.21 ఎకరాల భూమి, రూ.10 లక్షల క్యాష్, 629 గ్రాముల గోల్డ్, మూడు లగ్జరీ కార్లు, రెండు బైక్‌లు, బ్యాంకు ఖాతాల్లో భారీ నగదు ఉన్నట్లు వెల్లడించింది. ఇక అసలు ట్విస్ట్ ఏంటంటే.. జయరాజు డ్రైవర్ అకౌంట్ నుంచి ఆయన కుమార్తె ఖాతాకు రూ.24.80 లక్షలు విడతలవారీగా వెళ్లినట్లు గుర్తించారు. ఇసుక, మైనింగ్ కాంట్రాక్టర్ల నుంచి డబ్బులు వసూలు చేసి కూతురు అకౌంట్‌కు మళ్లించినట్లు డ్రైవర్ ఒప్పుకున్నాడని ఏసీబీ తెలిపింది. దందా వెనుక ఇంకా ఎవరున్నారనే దానిపై దర్యాప్తు షురూ చేసింది.



# నేపాల్‌కు భారత్ భరోసా..
## జైశంకర్ రివ్యూ.. మంత్రుల జీతం కూడా విరాళం!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 28**

:వరదలతో అతలాకుతలమైన పొరుగుదేశం నేపాల్‌కు భారత్ అండగా నిలుస్తోంది. అక్కడ కొనసాగుతున్న రెస్క్యూ, రిలీఫ్ ఆపరేషన్‌పై విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ సమీక్ష చేశారు. కాఠ్‌మాండూ, బీజింగ్‌లోని భారత రాయబార కార్యాలయాలతో మాట్లాడి పరిస్థితిని తెలుసుకున్నట్లు తెలిపారు. నేపాల్‌లోని భారతీయుల క్షేమంపై కూడా ఆరా తీసిన జైశంకర్.. అవసరమైన మరిన్ని సహాయ సామగ్రిని పంపేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఇక నేపాల్ ప్రధాని బాలేంద్ర షాతో పాటు మంత్రులు కూడా కీలక నిర్ణయం తీసుకున్నారు. తమ ఒక నెల జీతాన్ని విపత్తు సహాయ నిధికి విరాళంగా ఇవ్వాలని డిసైడ్ అయ్యారు. వరద బాధితులు, వ్యాపార సంస్థలకు ప్రత్యేక సహాయ, పునరావాస ప్యాకేజీ సిద్ధం చేయాలని ఆర్థిక శాఖను ఆదేశించారు.



## 20 ఏండ్ల వెయిటింగ్‌కు ఎండ్.. ఇండియా చేతికి అమెరికా
# 'జావెలిన్' మిస్సైల్!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 28**

దాదాపు రెండు దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న భారత్--అమెరికా కీలక డిఫెన్స్ డీల్‌కు ఎట్టకేలకు మోక్షం లభించింది. అమెరికా నుంచి అత్యాధునిక జావెలిన్ యాంటీ-ట్యాంక్ గైడెడ్ మిస్సైల్ సిస్టమ్ కొనుగోలు ఒప్పందంపై భారత్ సంతకం చేసింది. ఈ మిస్సైల్‌ను టార్గెట్‌పై గురిపెట్టి వదిలితే చాలు.. అదే టార్గెట్‌ను వెతుక్కుంటూ వెళ్లి ధ్వంసం చేసే సత్తా ఉందని అమెరికా రాయబార కార్యాలయం తెలిపింది. ఈ డీల్‌తో భారత సైన్యం అమ్ములపొదిలోకి మరో పవర్‌ఫుల్ వెపన్ చేరనుంది. భవిష్యత్తులో జావెలిన్ మిస్సైళ్లను రెండు దేశాలు కలిసి తయారు చేసే అవకాశాలకు కూడా ఈ ఒప్పందం దారి తీస్తుందని అమెరికా రాయబారి సెర్గియో గోర్ తెలిపారు. అయితే ఎన్ని మిస్సైళ్లు, ఎంత మొత్తానికి కొనుగోలు చేస్తున్నారనే వివరాలు మాత్రం ఇంకా బయటకు రాలేదు.



# చిన్నోడి చేతిలో లక్కీడ్రా..
## అదే ఫ్యామిలీకి సొంతింటి టోకెన్!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 28**

: హైదరాబాద్‌లో ఇందిరమ్మ టవర్స్ ఫ్లాట్ల లక్కీడ్రా షురూ అయింది. ఇయ్యాల రాజేంద్రనగర్ మైలార్‌దేవుపల్లి లక్ష్మీగూడలో జరిగిన డ్రాలో ఓ చిన్నోడు టోకెన్ తీయగా.. ఏకంగా ఆ బాలుడి కుటుంబానికే సొంతింటి అదృష్టం వరించింది. దీంతో అక్కడున్నోళ్లంతా ఒక్కసారిగా ఆశ్చర్యపోయారు. లక్కీడ్రాలో జరపుల లక్ష్మీ కుటుంబానికి టోకెన్ రావడాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎక్స్‌లో షేర్ చేశారు. చిన్న పిల్లల మనసు స్వచ్ఛంగా ఉంటుందని, దేవుడి ఆశీర్వాదంతో ఆ కుటుంబానికి సొంతింటి కల నెరవేరుతోందని పేర్కొన్నారు. ఇక హైదరాబాద్‌లోని 16 నియోజకవర్గాల్లో సుమారు 8 వేల ఫ్లాట్లకు ఈ నెల 31 వరకు లక్కీడ్రా జరగనుంది. ప్రతి నియోజకవర్గంలో 480 ఫ్లాట్లకు 600 మందిని ఎంపిక చేసి.. ఫైనల్ వెరిఫికేషన్ తర్వాత అర్హులకు ఇళ్లను కేటాయించనున్నారు.

## మొక్కల మేళాలో మస్త్ సందడి.. రూ.20 నుంచి రూ.2.5 లక్షల దాకా మొక్కలు!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 28**



హైదరాబాద్‌లో పచ్చదనం పెంచుకోవాలనుకునే మొక్కల లవర్స్‌కు అదిరిపోయే ఛాన్స్ వచ్చింది. ఐమ్యాక్స్ థియేటర్ పక్కనున్న హెచ్‌ఎండీఏ గ్రౌండ్‌లో 20వ గ్రాండ్ నర్సరీ మేళా జోరుగా సాగుతోంది. ఈ నెల 27 నుంచి 31 వరకు జరుగుతున్న ఈ మేళాలో 110కి పైగా స్టాల్స్ ఏర్పాటు చేశారు. డార్జిలింగ్ నుంచి చెన్నై దాకా దేశం నలుమూలల నుంచి తెచ్చిన అరుదైన పూలు, బోన్సాయ్, మెడిసినల్,
అలంకరణ మొక్కలు ఇక్కడ కొలువుదీరాయి. నాగాలాండ్ కాక్టస్ మొక్కలు స్పెషల్ అట్రాక్షన్‌గా నిలుస్తున్నాయి. టెర్రస్, వెర్టికల్, హైడ్రోపోనిక్ గార్డెనింగ్‌కు అవసరమైన మొక్కలు కూడా దొరుకుతున్నాయి. ఇక ధరలు కూడా బడ్జెట్ ఫ్రెండ్లీగానే ఉన్నాయి. రూ.20 నుంచి ఏకంగా రూ.2.5 లక్షల వరకు మొక్కలు అందుబాటులో ఉన్నాయి. కుండీలు, టెర్రకోట వస్తువులు, ఆర్గానిక్ ఎరువులు కూడా ఒకే చోట దొరుకుతుండటంతో మేళా మొక్కల ప్రియులకు వన్‌స్టాప్ డెస్టినేషన్‌గా మారింది.



## రూపాయి పడుతోందని టెన్షనా..అబ్బే.. అంత సీన్ లేదు: రఘురామ్ రాజన్!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 28**

డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ పడిపోతుండటంపై టెన్షన్ పడుతున్నవాళ్లకు మాజీ ఆర్‌బీఐ గవర్నర్ రఘురామ్ రాజన్ కాస్త రిలీఫ్ ఇచ్చారు. ప్రస్తుతం రూపాయి క్షీణత చూసి అంతగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన క్లారిటీ ఇచ్చారు. గ్లోబల్ మార్కెట్లలో ప్రతికూల పరిస్థితులు, విదేశీ పెట్టుబడుల ప్రవాహంలో మార్పులు వంటి కారణాలతో రూపాయిపై తాత్కాలిక ఒత్తిడి ఉందన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ ఫండమెంటల్స్ మాత్రం స్ట్రాంగ్‌గానే ఉన్నాయని చెప్పారు. అంతేకాదు.. దేశ విదేశీ మారక నిల్వలు కూడా బలంగా ఉన్నాయని, రూపాయిలో తీవ్రమైన హెచ్చుతగ్గులు రాకుండా ఆర్‌బీఐకి అవసరమైన చర్యలు తీసుకునే సామర్థ్యం ఉందని తెలిపారు. కాబట్టి షార్ట్‌టర్మ్ హెచ్చుతగ్గులు చూసి హైరానా పడొద్దని రఘురామ్ రాజన్ సూచించారు.



## పిల్లలతో మోదీ ఖుషీ .. 'చిన్నప్పుడు ఏం కావాలనుకున్నారు?' అంటే ఇచ్చిన ఆన్సర్ అదిరింది!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 28**

రాఖీ పండగ సందర్భంగా ప్రధాని మోదీ స్కూల్ పిల్లలతో కాసేపు సరదాగా గడిపారు. ఢిల్లీలోని 7, లోక్ కల్యాణ్ మార్గ్ నివాసంలో జరిగిన వేడుకల్లో చిన్నారులతో మోదీ ఆప్యాయంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా ఓ చిన్నారి.. "చిన్నప్పుడు మీ కల ఏంటి?" అని అడగ్గా.. మోదీ నవ్వుతూ "మీ అందరినీ కలవాలనేది" అని సరదాగా బదులిచ్చారు. పిల్లలతో షేక్‌హ్యాండ్, హై-ఫైవ్ చేస్తూ మోదీ సందడి చేశారు. ఈ ముచ్చటైన మూమెంట్స్‌కు సంబంధించిన వీడియోను మోదీ ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశారు. రక్షాబంధన్ సందర్భంగా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ.. ఈ పండగ ప్రేమ, ఆప్యాయత, నమ్మకానికి ప్రతీక అని పేర్కొన్నారు.

## నేపాల్‌ను ముంచేసిన వరద.. 543 మంది మృతి..
# మరో 1500 మంది గల్లంతు!


**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 28**



నేపాల్‌లో భోటెకోశి నది వరదలు భారీ విధ్వంసం సృష్టించాయి. మృతుల సంఖ్య 543కు చేరగా.. దాదాపు 1500 మంది గల్లంతైనట్లు సమాచారం. వరద ప్రాంతాల్లో రెస్క్యూ ఆపరేషన్ జోరుగా సాగుతోంది. 14 వేల మందికిపైగా భద్రతా సిబ్బంది రంగంలోకి దిగి ఇప్పటివరకు 3,742 మందిని కాపాడారు. 2015 భూకంపం తర్వాత నేపాల్ చూసిన అతిపెద్ద ప్రాణాంతక విపత్తుల్లో ఇదొకటిగా అధికారులు చెబుతున్నారు. హిమానీనదం కూలిపోవడంతో మంచు, శిథిలాలు, నీరు ఒక్కసారిగా దిగువకు దూసుకురావడమే వరదలకు కారణమని అంచనా. ఇక అసలు టెన్షన్ ఏంటంటే.. నేపాల్--టిబెట్ బోర్డర్‌లో మరో సహజ సరస్సు ఉప్పొంగుతోంది. ఇప్పటికే 25 లక్షల క్యూబిక్ మీటర్లకు పైగా నీరు చేరింది. ఆనకట్ట తెగితే దిగువ ప్రాంతాలపై భారీ వరద ముంచెత్తే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు.

## సోనియా కొత్త పుస్తకంపై దుమారం.. పెంగ్విన్ ఒక్క మాటతో ఫుల్‌స్టాప్!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 28**




కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చీఫ్ సోనియా గాంధీ పేరుతో వైరల్ అవుతున్న 'బిలాంగింగ్ ఇన్ ఇండియా' పుస్తకంపై అసలు మ్యాటర్ బయటకొచ్చింది. ఈ బుక్‌ను తామే పబ్లిష్ చేస్తున్నామంటూ సోషల్ మీడియాలో, మీడియాలో నడిచిన ప్రచారానికి పెంగ్విన్ రాండమ్ హౌస్ ఇండియా చెక్ పెట్టింది. గత కొన్ని రోజులుగా సోనియా గాంధీ కొత్త పుస్తకం రాస్తున్నారని.. దాన్ని పెంగ్విన్ సంస్థ పబ్లిష్ చేస్తోందంటూ తెగ ప్రచారం జరిగింది. దీంతో సోషల్ మీడియాలో కూడా ఈ బుక్‌పై బోలెడంత చర్చ నడిచింది. అయితే పెంగ్విన్ రాండమ్ హౌస్ ఇండియా తాజాగా క్లారిటీ ఇచ్చింది. 'బిలాంగింగ్ ఇన్ ఇండియా' పుస్తకానికి తాము ప్రచురణకర్తలం కాదు అని స్పష్టంగా ప్రకటించింది. దీంతో సోనియా పుస్తకంపై జరుగుతున్న ప్రచారానికి ఒక్కసారిగా బ్రేక్ పడింది.

ట్రెండింగ్, క్రైం
ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/



# సలాఖల వెనక రాఖీ పండుగ..
## అన్నాచెల్లెళ్ల ప్రేమకు జైలు గోడలు కూడా బందీ కాలే!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 28**

: రాఖీ పౌర్ణమి సందర్భంగా దేశవ్యాప్తంగా జైళ్ల దగ్గర ఎమోషనల్ సీన్ కనిపించింది. వివిధ కేసుల్లో జైలు శిక్ష అనుభవిస్తున్న అన్నదమ్ములకు రాఖీ కట్టేందుకు వేలాది మంది అక్కాచెల్లెళ్లు కారాగారాల బాట పట్టారు. కఠినమైన సెక్యూరిటీ, మెటల్ డిటెక్టర్లు, సామాను తనిఖీల తర్వాత సోదరీమణులను లోపలికి అనుమతించారు. సలాఖల వెనకున్న అన్నలకు తిలకం పెట్టి రాఖీ కడుతూ పలువురు కన్నీళ్లు పెట్టుకున్నారు. "తప్పు చేసి జైల్లో ఉన్నా.. మా ప్రేమ మాత్రం మారలేదు. త్వరగా మంచి దారిలోకి వచ్చి బయటకు రావాలి" అంటూ భావోద్వేగానికి గురయ్యారు. అటు అన్నదమ్ములు కూడా చెల్లెళ్లను చూసి కన్నీటిపర్యంతమయ్యారు. జైలు బంధనాల మధ్య జరిగిన ఈ రాఖీ వేడుకలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. నిజంగా.. ప్రేమకు సలాఖలు కూడా అడ్డుకాదని ఈ దృశ్యాలు చూపించాయి..





# మాల్దీవుల్లో జ్యోతి రాయ్..
## పింక్ బికినీలో మస్త్ గ్లామర్!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 28**

: నటి జ్యోతి రాయ్ పూర్వజ్ మాల్దీవుల బీచ్‌లో తన గ్లామరస్ లుక్‌తో అదరగొట్టింది. సూర్యకిరణాలు తాకుతున్న బీచ్‌లో స్టైలిష్ పింక్ బికినీలో కాన్ఫిడెంట్‌గా పోజులిచ్చింది. ఈ ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేయడంతో నెటిజన్ల నుంచి ఫుల్ రెస్పాన్స్ వస్తోంది. బీచ్ బ్యాక్‌డ్రాప్‌లో జ్యోతి రాయ్ లుక్ చూసి ఫ్యాన్స్ "వావ్.. మస్త్ ఉంది బేగం!" అంటూ కామెంట్లు చేస్తున్నారు. ప్రస్తుతం ఈ పిక్స్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.



## పసుపు పట్టు చీరలో ఈషా రెబ్బా.. అదుర్స్ బేగం!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 28**


:టాలీవుడ్ బ్యూటీ ఈషా రెబ్బా మరోసారి తన లుక్‌తో ఫ్యాన్స్‌ను ఫిదా చేసింది. పసుపు రంగు పట్టు చీరలో మెరిసిపోయిన ఈషా.. దానికి సున్నితమైన పూసల పనితో, భారీ ఎంబ్రాయిడరీ ఉన్న క్రీమ్ కలర్ స్లీవ్‌లెస్ బ్లౌజ్ జత చేసింది. పెద్ద పెద్ద డిజైనర్ ఝుంకాలు పెట్టుకుని, ఒక భుజంపై జాలువారే సాఫ్ట్ వేవీ హెయిర్‌తో సూపర్ ఎలిగెంట్‌గా కనిపించింది. సాదాసీదా నవ్వుతో ఈషా ఇచ్చిన ఫోజులు చూస్తే.. "అబ్బా బేగం, లుక్ మస్త్ ఉంది కదా!" అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. ఈ ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.



### దక్ష నాగర్కర్.. గ్లామర్‌తో గుబులు, టాలెంట్‌తో
# దుమ్మురేపిన బ్యూటీ!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 28:**

తెలుగు ఇండస్ట్రీలో తనకంటూ ఓ క్రేజ్ తెచ్చుకుంటున్న బ్యూటీ దక్ష నాగర్కర్. గ్లామరస్ ఫోటోషూట్లతో సోషల్ మీడియాలో సందడి చేసే ఈ అమ్మడికి 2021లో వచ్చిన 'జాంబీ రెడ్డి' మూవీ మంచి బ్రేక్ ఇచ్చింది. తెలుగు తొలి జాంబీ మూవీగా తెరకెక్కిన ఈ సినిమాలో దక్ష.. గేమింగ్ పిచ్చి ఉన్న మ్యాగీ క్యారెక్టర్‌లో అదరగొట్టింది. తన లుక్స్‌తోనే కాదు.. యాక్టింగ్‌తోనూ మెప్పించిన దక్ష, ప్రస్తుతం టాలీవుడ్‌లో ఎదుగుతున్న తారగా తన హవా చూపిస్తోంది. అమ్మడి గ్లామర్‌కు ఫ్యాన్స్ కూడా ఫిదా అవుతున్నారంటే మామూలు క్రేజ్ కాదండోయ్!



# ఆర్జీవీ మళ్లీ రచ్చ షురూ..
## "విజేతల వెనక భార్యలు ఉండరు" అంట!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 28:దర్శకుడు రామ్ గోపాల్ వర్మ మరోసారి తన పోస్ట్‌తో సోషల్ మీడియాలో హంగామా లేపారు. "ప్రతి సక్సెస్‌ఫుల్ మగాడి వెనక ఓ ఆడది ఉంటుంది" అనే పాత సామెతను తిరగరాస్తూ.. "ప్రతి విజేత పురుషుడి వెనక ఎలాంటి స్త్రీ (భార్య) ఉండరు" అంటూ ఎక్స్‌లో ఓ పోస్టర్ షేర్ చేశారు. అందులో నరేంద్ర మోదీ, యోగి ఆదిత్యనాథ్, ఏపీజే అబ్దుల్ కలాం, రతన్ టాటా, బాబా రామ్‌దేవ్, సల్మాన్ ఖాన్, రాహుల్ గాంధీ వంటి ప్రముఖుల పేర్లను ప్రస్తావించారు. ఈ పోస్టుపై నెటిజన్లలో ఫుల్ డిస్కషన్ నడుస్తోంది. కొందరు ఆర్జీవీ లాజిక్‌కు సపోర్ట్ చేస్తుంటే.. మరికొందరు "విజయానికి పెళ్లి, ఒంటరితనం కారణం కాదు.. కష్టం, పట్టుదలే అసలు మ్యాటర్" అంటూ కౌంటర్ ఇస్తున్నారు. అమీర్ ఖాన్ ఉదాహరణను కూడా కొందరు గుర్తు చేస్తున్నారు. మొత్తానికి ఆర్జీవీ పోస్ట్ మరోసారి సోషల్ మీడియాలో రచ్చ లేపుతోంది.



## ఇండియా బార్డర్ లో సైనికులకు రాఖీ.. కశ్మీరీ ఆడబిడ్డల ప్రేమకు జవాన్లు ఫిదా!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 28:**

రక్షా బంధన్ సందర్భంగా జమ్మూకశ్మీర్ సరిహద్దుల్లో ఎమోషనల్ సీన్ కనిపించింది. స్థానిక కశ్మీరీ యువతులు, స్కూల్ విద్యార్థినులు.. దేశ సరిహద్దులను కాపాడుతున్న భారత జవాన్లకు రాఖీలు కట్టి, మిఠాయిలు తినిపించారు. సొంత కుటుంబాలకు దూరంగా ఉండి దేశం కోసం డ్యూటీ చేస్తున్న సైనికులకు కశ్మీరీ సోదరీమణులు చూపించిన ఈ ఆప్యాయతకు జవాన్లు ఫిదా అయ్యారు. తమ రక్షణ కోసం రేయింబవళ్లు కష్టపడుతున్న సైనికులకు కృతజ్ఞతగా ఈ వేడుక నిర్వహించినట్లు యువతులు తెలిపారు. అటు జవాన్లు కూడా "మీకు ఎల్లప్పుడూ రక్షణగా ఉంటాం" అంటూ మాట ఇచ్చారు. ఈ మనసుకు హత్తుకునే రాఖీ వేడుకకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతూ నెటిజన్ల హృదయాలను గెలుచుకుంటోంది.

### బిగ్ బాస్ హౌస్‌లోకి ఆ క్రేజీ హీరో..
# ఆదిత్ అరుణ్ ఎంట్రీపై జోరుగా టాక్!




**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 28:**

తెలుగు బిగ్ బాస్ కొత్త సీజన్ త్వరలోనే షురూ కానుంది. దీంతో హౌస్‌లోకి ఎంట్రీ ఇచ్చే కంటెస్టెంట్లపై రోజుకో న్యూస్ బయటకొస్తోంది. తాజాగా ఈ లిస్టులోకి యంగ్ హీరో ఆదిత్ అరుణ్ పేరు చేరింది. ఇటీవల 'చెన్నై లవ్ స్టోరీ'లో అజయ్‌గా మెప్పించిన ఆదిత్.. ఈ సీజన్‌లో బిగ్ బాస్ హౌస్‌లోకి అడుగుపెట్టబోతున్నాడంటూ సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై అధికారిక క్లారిటీ మాత్రం లేదు. ఇప్పుడిప్పుడే సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకుంటున్న టైమ్‌లో బిగ్ బాస్‌లోకి వెళ్లడం కంటే సినిమాలపైనే ఫోకస్ పెడితే బెటర్ అని కొందరు అంటున్నారు. ఈ సీజన్‌లో 14 మంది కంటెస్టెంట్లు ఉండనున్నారని, సెలబ్రిటీలతో పాటు సామాన్యులకు కూడా ఛాన్స్ ఉంటుందని టాక్. తర్వాత వైల్డ్ కార్డ్ ఎంట్రీలు కూడా ఉండనున్నాయట. మరి ఆదిత్ వస్తాడా? లేదా? అనేది సస్పెన్స్‌గా మారింది.



# డ్యూటీలో ఉన్న తమ్ముడి కోసం బస్సే ఆపేసిన అక్క.. రాఖీ అంటే ఇదే భాయ్!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 28:**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంటలో రాఖీ పండుగ రోజు ఓ ఎమోషనల్ సీన్ అందరినీ ఆకట్టుకుంది. గోదావరిఖని డిపోలో డ్రైవర్‌గా పనిచేస్తున్న మెండ రాజుకు సెలవు దొరకక డ్యూటీలోనే ఉండిపోయారు. కానీ తమ్ముడికి రాఖీ కట్టకుండా ఉండలేకపోయిన అక్క తమ్మనవేణి స్వప్న.. గోదావరిఖని నుంచి హైదరాబాద్ వెళ్తున్న బస్సును రేణికుంటలో ఆపించారు. బస్సులోనే డ్యూటీలో ఉన్న తమ్ముడు రాజుకు రాఖీ కట్టి, మిఠాయి తినిపించారు. ఈ సీన్ చూసిన ప్రయాణికులు ఫుల్ ఖుషీ అయ్యి.. అక్కాతమ్ముళ్ల ప్రేమకు దిల్‌సే అభినందనలు తెలిపారు. నిజంగా.. ఎన్ని పనులున్నా తోబుట్టువుల అనుబంధం మాత్రం సూపర్ కదా..

# 'టాక్సిక్'కి భారీ షాక్..
## యాష్ క్రేజ్ ఉన్నా డీల్స్ మాత్రం నిల్!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 28:**



'కేజీఎఫ్'తో పాన్ ఇండియా రేంజ్‌లో దుమ్మురేపిన కన్నడ స్టార్ యాష్.. దాదాపు నాలుగేళ్ల గ్యాప్ తర్వాత చేసిన మూవీ 'టాక్సిక్'. గీతూ మోహన్ దాస్ డైరెక్షన్‌లో తెరకెక్కిన ఈ సినిమాలో కియారా అద్వానీ, రుక్మిణి వసంత్, తారా సుతారియా, నయనతార కీలక పాత్రల్లో కనిపించారు. భారీ అంచనాలతో థియేటర్లలోకి వచ్చిన ఈ సినిమాకు మిక్స్‌డ్ కాకుండా నెగెటివ్ టాక్ ఎక్కువగా వచ్చింది. అయినా వరల్డ్‌వైడ్‌గా ఓపెనింగ్స్ మాత్రం దుమ్ములేపాయి. అసలు ట్విస్ట్ ఏంటంటే.. ఇంత క్రేజ్ ఉన్నా ఇప్పటివరకు 'టాక్సిక్' శాటిలైట్, డిజిటల్ హక్కుల డీల్స్ పూర్తికాలేదని టాక్. నాన్-థియేట్రికల్ రైట్స్ అమ్మకాలు జరగకపోవడం ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. నెగెటివ్ టాక్‌తో ఈ రైట్స్‌కు డిమాండ్ కూడా తగ్గే ఛాన్స్ ఉందంటున్నారు. మరి చివరికి ఈ హక్కులు ఎవరి ఖాతాలో పడతాయో చూడాలి మరి!

ON BEHALFOF RRR MEDIA PVT LIMITED ..2-3-606/49/4.. PATELNAGER.. AMBER PET, HYDERABAD, TELNGANA.. 500013,
EDITOR: RAMANRAJU RATHNA, RNI NO TG/2024/1093.. email:ramannews9@gmail.com..phon 9949152838, 7013794396